




# రాజధాని వార్తలు
## RAJADHANI VARTALU


పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు రాజధాని వార్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు



అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 202, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 శనివారం, 06-01-2024

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


- **జనం చెంతకే సంక్షేమం.. అర్హతే ప్రామాణికం..**
- **అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం ఇస్తూ..**

**రాజధాని వార్తలు, అమరావతి:** ఇలా ప్రతియేదూ.. ఏటా రెండు పర్యాయాలు.. జనవరి– జూన్ లో అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన వారికి జూన్ / జూలైలో.. జూలై నుంచి డిసెంబర్ వరకు అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి మిగిలిపోయిన వారికి డిసెంబర్ / జనవరిలో అందిస్తూ..

ఆగస్టు, 2023 నుండి డిసెంబర్, 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని 68,990 అర్హులకు రూ. . 97.76 కోట్లను నేడు (05.01.2024) సీఎం క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ధి అందించాలన్న తపనతో.. పథకం లబ్ధి అందించిన తర్వాత కూడా పొరపాటున ఏ కారణం చేతనైనా మిస్ అయిన వారికి మరో అవకాశం ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. ఇలా డిసెంబర్, 2021 (బైయాన్యువల్ పథకం ప్రారంభించిన తేదీ) నుండి ఇప్పటి వరకూ 5 పర్యాయాల్లో అందించిన మొత్తం లబ్ధి రూ. 1,744.76 కోట్లు..

వీటితోపాటు క్రొత్తగా (ఆగస్టు 2023 – డిసెంబర్ 2023 వరకు) అర్హులైన మరో 1,17,161 మందికి పెన్షన్లు, 6,314 మందికి ఆరోగ్యశ్రీ కార్డులు, 1,11,321 మందికి రైస్ కార్డులు, 34,623 మందికి ఇళ్ల పట్టాలను కూడా నేడు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం.. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 55 నెలల్లోనే వివిధ సంక్షేమ పథకాల ద్వారా లంచాలకు, వివక్షకు తావు లేకుండా ఇప్పటికే లబ్దిదారులకు నేరుగా (%ఀడీ%రూపంలో) అందించిన ఆర్థిక సాయం రూ.2,46,551 కోట్లు..

దరఖాస్తు చేసుకోవడం ఎలా ?

ఆ 6 నెలల కాలానికి సంబంధించి అందించిన సంక్షేమ పథకాలకు అర్హత ఉండి ఆయా పథకాల లబ్ధి మిస్ అయిన వారికి మరో అవకాశం..
పథకాల లబ్ధి అందించిన నెలలోపు గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి..
అవసరమైతే వాలంటీర్ సేవలు వాడుకోవచ్చు లేదా 1902 కి ఫోన్ చేస్తే వారు తగు సూచనలు ఇస్తారు.. అవసరమైన పత్రాలతో సచివాలయాల్లో అప్లై చేసిన తర్వాత వెరిఫికేషన్ చేసి ఆరు నెలలకోసారి ఆ ఆరు నెల్లో అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధి అర్హులకు అందజేత.. ఇలా ఏటా రెండు పర్యాయాలు..!

లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత

సోషల్ ఆడిట్ కోసం గ్రామ/వార్డు సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితాల ప్రదర్శన.. లంచాలకు, కుల, మత, వర్గ, పార్టీల వివక్షకు తావులేకుండా పారదర్శకంగా పథకాల అమలు.. నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో అర్హులందరికీ పథకాల లబ్ధి..

ఆగస్టు 2023 నుండి డిసెంబర్ 2023 వరకు అమలైన సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా పొరపాటున ఆయా సంక్షేమ పథకాల లబ్ధి అందుకోలేకపోయిన అర్హులకు జగనన్న ప్రభుత్వం నేడు అందిస్తున్న నగదు లబ్ధి వివరాలు..

ఈబీసీ నేస్తం – ఇప్పటికే లబ్దిపొందిన వారు – 4,39,068, పొరపాటున ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన లబ్ధిదారుల సంఖ్య – 4,180, అలా మిగిలిపోయినవారికి నేడు అందిస్తున్న లబ్ధి (రూ.లలో) 6,27,00,000
జగనన్న అమ్మ ఒడి – ఇప్పటికే లబ్దిపొందిన వారు – 42,61,965, పొరపాటున ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన లబ్ధిదారుల సంఖ్య – 40,616, అలా మిగిలిపోయినవారికి నేడు అందిస్తున్న లబ్ధి (రూ.లలో) 53,06,68,670
వైఎస్సార్ నేతన్న నేస్తం – ఇప్పటికే లబ్దిపొందిన వారు – 80,686, పొరపాటున ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన లబ్ధిదారుల సంఖ్య – 352, అలా మిగిలిపోయినవారికి నేడు అందిస్తున్న లబ్ధి (రూ.లలో) 84,48,000
-%--% ఇప్పటికే లబ్దిపొందిన వారు – 3,57,844, పొరపాటున ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన లబ్ధిదారుల సంఖ్య –1,884, అలా మిగిలిపోయినవారికి నేడు అందిస్తున్న లబ్ధి (రూ.లలో) 2,82,60,000
వైఎస్సార్ వాహన మిత్ర – ఇప్పటికే లబ్దిపొందిన వారు – 2,75,931, పొరపాటున ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన లబ్ధిదారుల సంఖ్య – 3,030, అలా మిగిలిపోయినవారికి నేడు అందిస్తున్న లబ్ధి (రూ.లలో) 3,03,00,000
జగనన్న చేదోడు – ఇప్పటికే లబ్దిపొందిన వారు – 3,25,020, పొరపాటున ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన లబ్ధిదారుల సంఖ్య – 15,016, అలా మిగిలిపోయినవారికి నేడు అందిస్తున్న లబ్ధి (రూ.లలో) 15,01,60,000
వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా – ఇప్పటికే లబ్దిపొందిన వారు – 29,934, పొరపాటున ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన లబ్ధిదారుల సంఖ్య – 1,912, అలా మిగిలిపోయినవారికి నేడు అందిస్తున్న లబ్ధి (రూ.లలో) 14,70,95,000
వైఎస్సార్ మత్స్యకార భరోసా – ఇప్పటికే లబ్దిపొందిన వారు – 1,23,519, పొరపాటున ఏ కారణం చేతనైనా మిగిలిపోయిన లబ్ధిదారుల సంఖ్య – 2,000, అలా మిగిలిపోయినవారికి నేడు అందిస్తున్న లబ్ధి (రూ.లలో) 2,00,000






# కాంగ్రెస్ లో చేరిన వైఎస్ షర్మిల



**రాజధాని వార్తలు, అమరావతి:** కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్టీపీని వైఎస్ షర్మిల విలీనం చేశారు. జనవరి 4వ తేదీ గురువారం ఢిల్లీలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సమక్షంలో షర్మిల కూడా కాంగ్రెస్ లో చేరారు. ఈ సందరన్భంగా ఆమెకు రాహుల్, ఖర్గే లు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. అంతకుముందు ఈ రోజు ఉదయం ఏఐసీసీ హెడ్ ఆఫీసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో షర్మిల ప్రత్యేకంగా సమావేశమయ్యారు.
తన కుమారుడి పెండ్లి పత్రికను నేతలకు అందజేసి.. వివాహానికి హాజరవ్వాల్సింది షర్మిల కోరినట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ ను ఆయన సోదరి, వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల కలిశారు. తన తల్లి విజయమ్మ, కుమారుడు రాజారెడ్డి, కాబోయే కోడలు ప్రియతో కలిసి ఆమె నిన్న జగన్ నివాసానికి వెళ్లారు. తన కుమారుడి నిశ్చితార్థం, పెళ్లి వేడుకలకు రావాలని.. జగన్ తో పాటు వదిన భారతికి షర్మిల ఆహ్వాన పత్రిక అందజేసిన విషయం తెలిసిందే..

# విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి

- **విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి..**
- **రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రద్యుమ్న**

**రాజధాని వార్తలు,** పెనుగొండ: నేటి యువత విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని క్రీడలు యువజన సర్వీసులు, రోడ్ల భవనాల శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రద్యుమ్న తెలిపారు. గురువారం మధ్యాహ్నం పెనుగొండలోని పరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను తిలకించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు , జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పెనుగొండ సబ్ కలెక్టర్ భరత్, తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రీడాకారులతో పరిచయం చేసుకొని క్రీడల నిర్వహణ నియమ నిబంధనలు క్రీడాకారులు తెలుసుకోవాలని సూచించారు. అలాగే ఏ ఏ సచివాలయ తరఫున ఆడుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ క్రీడల్లో యువతీ ,యువకులు ఉత్సాహంగా పాల్గొని పెంపొందించుకోవాలని తెలిపారు.
ప్రపంచ స్థాయిలో ప్రస్తుత క్రీడాకారులు క్రీడల్లో ఎదగాలని ఆకాంక్షించారు. మండల స్థాయి నుంచి ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రతి క్రీడాకారులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అందున విభిన్న ప్రతిభా నైపుణ్యాలతో రాష్ట్రానికి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని, ఈ క్రీడల్లో క్రీడాకారులు తమ ప్రతిభ పతవాలను ప్రదర్శించాలన్నారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టరు ఒక జట్టుగా, మరొక జట్టుగా జాయింట్ కలెక్టర్ సబ్ కలెక్టర్ లు కాసేపు షటిల్ ఆడి క్రీడాకారులను విద్యార్థులను ఉ త్తేజపరిచారు. ఆ తర్వాత పెనుగొండ కొండపై ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొండపై నిర్మించిన రోడ్డు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచి పనులు చాలా బాగున్నాయని, సుమారు రూ. 13 కోట్లతో నిర్మించిన ఆరు కిలోమీటర్ల మేరకు నాణ్యత కలిగిన రోడ్డు నిర్మించినందుకు సంబంధిత శాఖ ఇంజనీర్లను ప్రిన్సిపల్ సెక్రెటరీ అభినందించారు. ఆ తర్వాత పక్కనే ఉన్న కోనేరును పరిశీలించారు.
అనంతరం పెనుగొండ నుంచి బయలుదేరి పుట్టపర్తి కోడూరు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణపు పనులను ప్రిన్సిపాల్ సెక్రటరీ పరిశీలించిన అనంతరం బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఆర్ అండ్ బి సంజీవయ్య, డి నాగరాజు ఏఈ వెంకటేష్, తాసిల్దార్ సురేష్, కమిషనర్ వంశి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్మృతివనం కు అంచనాలకు మించి జనం

● 19న జరిగే ప్రారంభోత్సవానికి భారీగా తరలివచ్చే అవకాశం
● పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి నాగార్జున ఆదేశం

**రాజధాని వార్తలు, విజయవాడ:** దేశంలోనే మరెక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణకు అన్ని ప్రాంతాల నుంచి అంబేద్కర్ అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చే అవకాశం ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. ఈ నెల 19న జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

విజయవాడలోని స్వరాజ్ మైదాన్ లో ప్రభుత్వం నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం, 125 అడుగుల విగ్రహాలను ఈనెల 19న ప్రారంభించనున్న నేపథ్యంలో గురువారం రాష్ట్ర సచివాలయంలో ఈ కార్యక్రమ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో నాగార్జన సమీక్షించారు. ఈ కార్యక్రమం కోసమే జనభాగీధారి పేరిట అన్ని ప్రాంతాల నుంచి జనసమీకరణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. దేశంలో మరెక్కడా లేనంత ఎత్తులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటుగా స్మృతివనంలో అంబేద్కర్ జీవిత విశేషాలను తెలిపే విగ్రహాలు, చిత్రాలు, ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.

స్వరాజ్ మైదానంలో రెండు దశలుగా చేపట్టిన అంబేద్కర్ స్మృతివనం పనులను తొలి దశలో రూ.268.46 కోట్లతోనూ, మలి దశలో రూ.106.64 కోట్లతోనూ చేపట్టారన్నారు. సుమారుగా రూ.400 కోట్ల తో స్మృతివనాన్ని తీర్చిదిద్దడం జరిగిందని వివరించారు. విగ్రహ నిర్మాణం ఇదివరకే పూర్తి కాగా దీనికి సంబంధించిన లైటింగ్, పెయింటింగ్ పనులు కొనసాగుతున్నాయని, మినీ థియేటర్, మ్యూజియం, స్కై లైటింగ్, ఫౌంటెన్లు, విగ్రహం ముందు, వెనుక భాగాల్లో ఉద్యానవనాలతో సుందరీకరణ, భవనాలు, ప్రహారీ గోడల నిర్మాణం,లిఫ్టులు, వెహికల్ పార్కింగ్, ఫుడ్ కోర్ట్ తదితర ప్రధానమైన పనులన్నీ దాదాపుగా పూర్తయిపోయాయని తెలిపారు. సందర్శకులకు అంబేద్కర్ చరిత్ర పూర్తిగా అవగతం కావడంతో పాటుగా ఒక అనిర్వచనీయమైన అనుభూతిని కలిగించేలా అంబేద్కర్ స్మృతివనాన్ని తీర్చిదిద్దడం జరుగుతోందని తెలిపారు. ఈనెల 19 న జరిగే అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి దళితులు, దళిత సంఘాల నేతలతో పాటుగా అంబేద్కర్ భావ జాలాన్ని అభిమానించే వారందరూ హాజరు కావాలని నాగార్జున పిలుపునిచ్చారు.

ప్రస్తుతం అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవానికి అంచనాలకు మించి ఎక్కువ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉందని నాగార్జున అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన రీతిలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి ప్రస్తుతం చేస్తున్న ఏర్పాట్లను గురించి మంత్రికి వివరించారు. ప్రస్తుత నిర్ణీత కార్యక్రమాల్లో కొన్ని మార్పులను మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, సాంఘిక సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.జయలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా జేసీ సంపత్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్, సాంఘిక సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

Post your ad to reach NRI community at rajadhanivartalu.com

# విభిన్న ప్రతిభావంతుల కార్యాలయం లో న్యాయ విజ్ఞాన సదస్సు



**● విభిన్న ప్రతిభావంతుల కార్యాలయం లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలావతి**

**రాజధాని వార్తలు,**గుంటూరు: క్యాలెండరు యక్టివిటీస్ లో భాగంగా లూయిస్ బ్రెయిలి జన్మదినం సందర్భంగా గుంటూరు విభిన్న ప్రతిభావంతుల కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఈ రోజు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటురు కార్యదర్శి లీలావతి సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, గౌరవ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాలమేరకు క్యాలెండరు యక్టివిటీస్ లో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్డ్ పీపుల్ , ట్రాన్సజెండర్ అండ్ సీనియర్ సిటిజన్స్, గుంటూరు వారి సహకారంతో ఈ రోజు ఏర్పాటుచేసిన ఈ అవగాహనా సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటురు కార్యదర్శి లీలావతి అక్కడి విభిన్న ప్రతిభావంతులకు మరియు జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల కోసం పనిచేస్తున్న వివిధ సంఘ నాయకులకు చట్టం విభిన్న ప్రతిభావంతుల కోసం కలిపించిన హక్కుల గురించి, న్యాయసేవాధికార చట్టం గురించి వివరించారు అలాగే న్యాయ సహాయం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు ను సంప్రదించినట్లయితే అర్హులైన వారికి న్యాయ సహాయం అందించటం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియ చేసారు.

ఈ కార్యక్రమం లో డిపార్ట్మెంట్ ఆఫ్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్డ్ , ట్రాన్సజెండర్ అండ్ సీనియర్ సిటిజన్స్ డైరెక్టర్ రవిప్రకాష్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ రాజకుమారి, ట్రాన్స్పోర్ట్ కమీషనర్ కృష్ణవేణి, డిఫరెంట్లీ ఏబుల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, గుంటూరు సహాయ సంచాలకులు శ్రీమతి సువార్త, , ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ స్వాతి, విభిన్న ప్రతిభావంతుల సహాయర్ధం పనిచేస్తున్న వివిధ సంఘాలు, వాటి నాయకులు , పలువురు విభిన్న ప్రతిభావంతులు ఐన ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏం కొంటాం..?



తారలనంటిన కూరగాయల ధరలు..

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** నిత్యావసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి. కొనబోతే కొరివి అన్నట్టుగా ధరలు మండుతుండటంతో సాధారణ ప్రజలు వాపోతున్నారు. మార్కెట్లో కూరగాయల ధరలు తారలనంటాయి. అన్ని కూరగాయలూ కిలో రూ.40 నుంచి 60పైనే ఉన్నాయి..

పెరిగిన ధరలతో సామాన్యులు తిప్పలు పడుతున్నారు. రూ.500 తీసుకెళ్తే ఐదారు రకాల కూరగాయలు తెచ్చుకోవడం కష్టంగా మారింది. అంత ఖర్చు చేసినా వారం రోజులు కూడా ఆ కూరగాయలు సరిపోవడం లేదు. రీటైల్ మార్కెట్‌లో అయితే మరి అధిక ధరలకు అమ్ముతున్నారు వ్యాపారులు. దీంతో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. పంటలపై ఎఫెక్ట్ పడడంతో పాటు, ఇతర రాష్ట్రాల నుంచి రావాల్సిన స్థాయిలో రాకపోవడంతో రేట్లు పెరిగిపోతున్నాయి..

ఇదిలాఉంటే.. బియ్యం, పప్పు ధరలు కూడా భారీగా పెరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా సన్న బియ్యం క్వింటాల్ 6వేలకు పైగా దాటింది. బహిరంగ మార్కెట్ లో 25 కేజీల ఫైన్ రైస్ బ్యాగ్ 1600లకు విక్రయిస్తున్నారు. దీంతో సామాన్యులు లబోదిబోమంటున్నారు.

BUY / SELL RAJADHANI AMARAVATI PLOTS 9440662699

# వచ్చేసాధారణ ఎన్నికలు పటిష్ట నిర్వహణపై ఇప్పటి నుండే కార్యాచారణ సిద్ధం చేయండి:సిఎస్



**రాజధాని వార్తలు,** అమరావతి: రానున్న సాధారణ ఎన్నికలను పటిష్టంగా సక్రమంగా నిర్వహించేందుకు వీలుగా సంబంధిత శాఖలు ఇప్పటి నుండే తగిన కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి ఆదేశించారు. రానున్నఎన్నికల సన్నద్ధతపై గురువారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఆయన అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా రిటర్నింగ్ అధికారులు,సహాయ రిటర్నింగ్ అధికారులు సహా ఎన్నికల విధులతో నేరుగా సంబంధం ఉన్నవివిధ అధికారుల ఖాళీల భర్తీతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం,జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయాల్లో అవసరమైన సిబ్బంది కేటాయింపు అంశాలపై సిఈఓ ముఖేష్ కుమార్ మీనాతో సిఎస్ జవహర్ రెడ్డి చర్చించారు.వెంటనే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను పంపాలని స్పష్టం చేశారు.అదే విధంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల విధుల నిర్వహణతో సంబంధం ఉండి ఒకే ప్రాంతంలో మూడు నాలుగేళ్ళ సర్వీసు పూర్తి చేసుకున్నఅధికారుల తప్పనిసరి బదిలీ,కొత్తవారికి పోస్టింగులు వంటి వాటిపై కూడా వెంటనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఎస్.డా.జవహర్ రెడ్డి పేర్కొన్నారు.అదే విధంగా పోలింగ్ కేంద్రాల వారీగా ఉండాల్సిన కనీస సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై ఆయన సిఇఓ ఇతర అధికారులతో సమీక్షించారు.

రానున్నఎన్నికల్లో డబ్బు,మద్యం వంటివి అక్రమ రవాణా నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు,సిబ్బందితో కూడిన అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన ఇంటిగ్రేటెడ్ చెక్కు పోస్టులను ఏర్పాటు చేయాల్సి ఉందని అందుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమీక్షించారు.సరిహద్దు నిఘా అంశాలకు సంబంధించి ముఖ్యంగా ఎపి,ఒడిస్సా రాష్ట్ర అధికారులుతో త్వరలో ఒక సమన్వయ సమావేశం నిర్వహించాలని దీనిపై ఒడిస్సా సిఎస్ తో తాను మాట్లాడతానని చెప్పారు.రానున్నసాధారణ ఎన్నికల నిర్వహణపై ముఖ్యంగా పోలీస్,రెవెన్యూ,ఎక్సైజ్,వాణిజ్య పన్నులు,రవాణా,ఆర్ అండ్బి, పంచాయితీరాజ్,విద్యా,మున్సిపల్ తదితర శాఖలు ఇప్పటి నుండే తగిన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు.ఎన్నికలను అత్యంత పారదర్శకంగా సజావుగా సకాలంలో నిర్వహించాల్సిన ప్రక్రియని కావున ప్రతి ఒక్కరూ అత్యంత బాధ్యతా యుతంగా పనిచేయాల్సి ఉంటుందని ఆదిశగా సంబంధిత శాఖలన్నీతగిన సన్నాహక కసరత్తును మొదలు పెట్టాలని సిఎస్ జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

ఈసమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల సన్నాహక ఏర్పాట్లపై సమీక్షకు కేంద్ర ఎన్నికల సంఘం రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈనెల 9వ తేదీన రాష్ట్రానికి రానుందని తెలిపారు.10వ తేదీన విజయవాడలో సిఎస్,డిజిపి,సిఇఓ సహా ఎక్సైజ్,వాణిజ్య పన్నులు,ఆర్ అండ్బి,అటవీ, విద్యా తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నున్నారని వివరించారు.రాష్ట్రంలో 46వేల 165 పోలింగ్ కేంద్రాలున్నాయని వాటిలో ఉండాల్సిన కనీస సౌకర్యాలు గురించి తీసుకోవాల్సిన అంశాలపై సిఎస్ దృష్టికి తీసుకువచ్చి వీటిపై జిల్లా ఎన్నికల అధికారులైన జిల్లా కలక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేయాల్సి ఉందని సిఎస్ కు చెప్పారు.అదే విధంగా వివిధ పోలింగ్ కేంద్రాల్లో విభిన్నప్రతిభావంతులకు ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై కూడా జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సి ఉందని అన్నారు.రాష్ట్ర ఎన్నికల కార్యాలయం,జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయాల్లో ఎన్నికల విధుల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్ పై నియమించాల్సి ఉందని సిఇఓ చెప్పగా వెంటనే తగిన ప్రతిపాదనలు పంపాలని సిఎస్ జవహర్ రెడ్డి సూచించారు.ఇంకా ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ లాజిస్టిక్ ఏర్పాట్లు,మెన్ అండ్ మెటీరియల్,కోవిడ్ ప్రోటోకాల్ నిబంధనలు అమలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

రాష్ట్ర ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ యం.రవి ప్రకాశ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో 29 ఇంటిగ్రేటెడ్ చెక్కు పోస్టులున్నాయని వాటిని పటిష్టంగా నిర్వహించడం ద్వారా డబ్బు,మద్యం,గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు.వీటితో పాటు రాష్ట్రంలో 76 పోలీస్ చెక్కు పోస్టులు,14 అటవీ చెక్కు పోస్టులున్నాయని వీటన్నిటి ద్వారా నిఘాను మరింత ముమ్మరం చేయడం జరుగుతుందని చెప్పారు.

ఇంకా ఈసమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్,చీఫ్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ గిరిజా శంకర్,అదనపు పిసిసిఎఫ్ విజిలెన్స్ గోపీనాథ్,స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డైరెక్టర్ యం.రవి ప్రకాశ్,రవాణా శాఖ కమీషనర్ మణీశ్ కుమార్ ఎస్ఎల్బిసి కన్వీనర్ తదితర అధికారులు పాల్గొన్నారు.ఆదే విధంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బి.రాజశేఖర్,రజత్ భార్గవ,ముఖ్య కార్యదర్శి శ్యామలరావు,కమీషన్ స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కె.భాస్కర్,సిడిఎంఎ కోటేశ్వరరావు తదితరులు వర్చువల్ గా పాల్గొన్నారు.




వినుకొండ కు చెందిన పారిశ్రామికవేత్త బోడేపూడి సుబ్బారావు సారధ్యంలో రూపొందిన మహానాడు అనే మీడియా వెబ్ సైట్ ను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారు ఆవిష్కరించారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కారం చూపడంలో డిజిటల్ మీడియా అయిన మహానాడు వెబ్ సైట్ పనిచేయాలని చంద్రబాబు ఆకాంక్షించారు.



# శ్రీకాకుళం జిల్లా నిజం గెలవాలి కార్యక్రమం

**బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచిన భువనేశ్వరి**

**- కార్యకర్తల కుటుంబాలకు రూ.3లక్షల చొప్పున ఆర్థిక సాయం**
**- భవిష్యత్తులోనూ పార్టీ అండగా ఉంటుందని భరోసా**
**- దారిపొడవునా నీరాజనాలు పట్టిన శ్రీకాకుళం జిల్లా ప్రజలు**

నిజం గెలవాలి ఉత్తరాంధ్ర కార్యక్రమం రెండో రోజు శ్రీకాకుళం జిల్లాలో గురువారం కొనసాగింది. టీడీపీ అధినేత నారా చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలను చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కలిసి పరామర్శించారు.

రాజాంలోని జీఎంఆర్ విడిది కేంద్రం వద్ద ప్రారంభమైన భువనేశ్వరి మొదటగా ఎచ్చెర్ల నియోజకవర్గం, జి.సింగడం మండలం, దేవలపేట గ్రామం వెళ్లారు. గతేడాది అక్టోబర్ 4న గుండెపోటుతో మరణించిన పార్టీ కార్యకర్త కంచరన అసిరినాయుడు(55) కుటుంబాన్ని కలుసుకున్నారు. అసిరినాయుడు భార్య అరుణకుమారి, కుమారులు అఖిల్, అభిషేక్ లతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రూ.3లక్షల చెక్కును అందించి ఆర్థికసాయం అందించారు. అనంతరం పాలకొండ నియోజకవర్గం భామిని మండలం, బిల్లుమడ గ్రామంలో బర్రి విశ్వనాథం(57) కుటుంబాన్ని పరామర్శించారు. విశ్వనాథం భార్య వనజాక్షి, కుమారుడు శివశశాంక్, కుమార్తె గౌతమితో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏ అవసరమొచ్చినా పార్టీ అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తుందని ధైర్యం చెప్పారు. రూ.3లక్షల చెక్కును అందించి ఆర్థికసాయం అందించారు. అనంతరం ఆముదాలవలస నియోజకవర్గం, బూర్జ మండలం, తోటవాడ గ్రామంలో గేదెల సాంబమూర్తి(76) కుటుంబాన్ని కలిశారు. సాంబమూర్తి భార్య ఎరకమ్మ, కుమారులు తవిటినాయుడు, జగదీశ్వరరావు, కుమార్తె పద్మావతిని పరామర్శించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రూ.3లక్షల చెక్కును అందించి ఆర్థికసాయం అందించారు.

అనంతరం ఆముదాలవలస మండలం, దన్నానపేట గ్రామంలో గొర్లె తిరుపతిరావు(72) కుటుంబాన్ని కలిశారు. తిరుపతిరావు భార్య రమణమ్మ, కుమారుడు శ్రీనివాసరావుతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రూ.3లక్షల చెక్కును అందించి ఆర్థికసాయం అందించారు. అనంతరం ఆముదాలవలస మండలం, నిమ్మ తొర్లాడ పంచాయతీ, పాత నిమ్మ తొర్లాడ గ్రామంలో ఆకేటి పారయ్య(73) కుటుంబ సభ్యులను కలిశారు. పారయ్య కుమారుడు రమణ, కోడలు తవిటమ్మ, మనుమళ్లు సంతోష్ కుమార్, దుర్గా ప్రసాద్ లతో మాట్లాడి యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు. రూ.3లక్షల చెక్కును అందించి ఆర్థికసాయం అందించారు. అదే గ్రామంలో గొండు ఎర్రయ్య(67) కుటుంబ సభ్యులను కలిశారు. ఎర్రయ్య భార్య గొండు తవిటమ్మ, కుమారులు శ్రీను, జయరామ్, రాజులతో భువనేశ్వరి మాట్లాడారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రూ.3లక్షల చెక్కును అందించి ఆర్థికసాయం చేశారు. పార్టీ అండగా ఉంటుందని ఎర్రయ్య కుటుంబానికి ధైర్యం చెప్పారు. శ్రీకాకుళం జిల్లాల కార్యకర్తల కుటుంబాల పరామర్శ అనంతరం విశాఖపట్నంలోని నోవాటెల్ హోటల్ లో బస చేశారు. భువనేశ్వరికి శ్రీకాకుళం జిల్లా కార్యకర్తలు, ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. మహిళలు హారతులు పట్టి స్వాగతించారు. వివిధ సామాజికవర్గ ప్రజలు, అంగన్వాడీలు, వైసీపీ చేతిలో ఇబ్బందులకు గురైన పలువురు భువనేశ్వరిని కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు.

సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని భరోసానిచ్చారు. తన కార్యక్రమానికి సంఘీభావం తెలిపేందుకు వచ్చిన కార్యకర్తలకు అభివాదం చేస్తూ..వారిని పలకరిస్తూ రెండో రోజు పర్యటనను భువనేశ్వరి విజయవంతంగా పూర్తిచేశారు. రెండో పర్యటనలో భువనేశ్వరితో ఉత్తరాంధ్ర నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గంజా కారణంగానే మహిళలపై పెచ్చురిల్లిన అత్యాచారాలు

- విచ్చలవిడి డ్రగ్స్, గంజా కారణంగానే మహిళలపై పెచ్చురిల్లిన అత్యాచారాలు
- వంగలపూడి అనిత

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** 17 ఏళ్ల మైనర్ దళిత బాలిక గ్యాంగ్ రేప్‌కి గురైంది. గతంలో రాజమండ్రిలో ఇదే రకంగా దళిత యువతి అత్యాచారానికి గురైంది. సీఎం జగన్మోహన్ రెడ్డి నివాసానికి సమీపంలో మరో దళిత యువతిని తనకు కాబోయే భర్త ముందే గ్యాంగ్ రేప్ చేశారు. ఈ గ్యాంగ్ రేప్‌లో ముద్దాయిగా ఉన్న వెంకట్ రెడ్డిని ఇప్పటికీ అరెస్టు చేయలేదు. రాష్ట్రంలో మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేని దుస్థితి ఏర్పడింది.

గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా లభ్యం కావడం, కల్తీమద్యంతో మతి చెడి ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారు. ఈ ప్రభుత్వం అనుకూలంగా ఉంటుందనే భరోసాతో వైసీపీ అనుకూల రౌడీ గ్యాంగ్‌లు పెచ్చుమీరిపోతున్నాయి. ఫలితంగా రాష్ట్రంలో అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలోని మహిళల మాన ప్రాణాలకు రక్షణ కావాలంటే జగన్ రెడ్డిని సాగనంపాలి. రాష్ట్రంలోని మహిళలంతా అపర కాళికలై జగనాసురుడి పీడ వదిలించుకోవాలి.

## షేక్ కరీముల్లా-సంక్షిప్త చరిత్ర


## ఆవిష్కర్తలు (వినుకొండ కవిత్రయం సంక్షిప్త చరిత్ర )

### రచన: డా.వంకాయలపాటి రామకృష్ణ

వినుకొండ నేలమీదుగా వీచుగాలి కవితాసుగంధాలు మోసుకొస్తుంది. ఈ ప్రాంతంలో అనేకమంది కవులు జన్మించి తెలుగు సాహితీ క్షేత్రమును సుసంపన్నం చేశారు. తెలుగు భాషాభివృద్ధికి వీరు చేసిన కృషి మరువలేనిది. ఈ ప్రాంతంలో గుర్రం జాషువా, పులుపుల శివయ్య, బీర్నీడిమోషే, బీర్నీడి ప్రసన్న, విజయదత్తు, ఫరీదుకవి, గంగినేని వెంకటేశ్వర రావులు కవులుగా ప్రసిద్ధినొందగా నేటితరంలో ప్రసిద్ధ కవిగా, ఇస్లాంవాద కవితా విధానానికి, ప్రగతిశీల ముస్లి సాహిత్యానికి ఆద్యునిగా నిలిచినవారు షేక్ కరీముల్లా అని చెప్పవచ్చును.

లిక్రీ.శ. 1686 ప్రాంతంలో అల్లీరజాఖాన్ అనే దళవాయి గోల్కొండ నవాబు అబ్దుల్లా హుస్సేన్ కుతుబ్షాహి తరుపున వినుకొండ ప్రాంతాన్ని పర్యవేక్షించేవాడు. వీరి కాలంలోనే 'మినీ చార్మినార్'గా ప్రసిద్ధి నొందిన పెద్దమసీదు (జామియా మసీదు) నిర్మించబడినది. ఈ కాలంలోనే కరీముల్లా పూర్వీకులు కొమ్మాలపాడు ప్రాంతంలో వున్నారు. దయాగుణం కల్గిన వీరు దాన ధర్మాలతో ఆస్తులు అన్నీ హరించుకుపోగా వీరిలో తొమ్మిదో తరానికి చెందిన షేక్ లాల్అహమ్మద్ (కరీముల్లా తాతగారు) కొమ్మాలపాడు నుండి వినుకొండ వచ్చి స్థిరపడ్డారు. వీరి నాల్గవ కుమారుడు షేక్ మహబూబ్ గారు, వీరు ప్రభుత్వ సర్వేయరుగా పనిచేస్తూ సుభాన్ సాహెబ్ పెద్దకుమార్తె షంషున్నిసా గారిని వివాహమాడారు. మహబూబ్, షంషున్నిసా గార్ల పెద్ద కుమారుడే షేక్ కరీముల్లా, 1964 జూన్ 1న వినుకొండ నందు జన్మించిన కరీముల్లా చిన్నతనముననే తల్లి షంషున్నిసా వద్దనుండి ఇస్లాం భక్తి కథలు, చారిత్రక కథలు నేర్చుకుని ఆధునిక భావాలు కల తండ్రి వద్ద నుండి క్రమశిక్షణ, పఠనాభిలాష, ఆధునిక భావాలు అలవర్చుకున్నాడు. తండ్రి మహబూబ్ మాతృభాష ఉర్దూ అయినప్పటికీ గొప్ప తెలుగు భాషాభిమాని, వేమన పద్యాలను అలవోకగా చదువుటయే గాక కుమారునిచే చదివించెడివాడు. ఈ భాషాభిమానమే కరీముల్లాలోని కవికి జీవం పోసినది. ఈ పుస్తకం వ్రాయ సంకల్పించి, షంషున్నిసా గారిని వివరాలు అడిగినప్పుడు తన కుమారుడు కరీముల్లా గర్భంలో ఉనప్పుడే నెలవంకలో కన్పించెడి వాడని మురిపెముగా చెప్పుకున్నారు. వారి తల్లి మాటలు కుమారుని పట్ల ప్రేమో, అతిశయోక్తియో తెలియదు గాని తెలుగు సాహితీ క్షేత్రంలో కరీముల్లా ప్రగతిశీల భావాలు కల ముస్లిం కవిగాను, ఇస్లాంవాద ఆవిష్కర్తగానూ ప్రసిద్ధి నొందటం నాకు విశేషముగా కన్పిస్తుంది. తండ్రి వృత్తిరీత్యా గుంటూరు, రేపల్లెలో ఉన్నప్పుడు ప్రాథమిక విద్యను అక్కడే అభ్యసించి హైస్కూల్ విద్యను వినుకొండలోని ఫస్టు వార్డ్ స్కూల్ మొదలు గవర్నమెంట్ జూనియర్, డిగ్రీ కళాశాలలలో ఇంటర్, డిగ్రీవరకు, విద్యాభ్యాసం సాగించారు. అనంతరం హైదరాబాద్ సుల్తాన్- ఉల్- ఉలూమ్ కాలేజీనందు బి.యిడి చదివి నాగార్జున యూనివర్శిటీ నందు ఎం.ఏ. పట్టా పుచ్చుకున్నాడు. 1996 నవంబర్ 12న ప్రభుత్వ ఉపాధ్యాయునిగా వినుకొండ మండలం నందలి ఏనుగుపాలెం పాఠశాలలో విధులలో చేరాడు. మరుసటి సంవత్సరమే మాచర్లకు చెందిన మషరున్ ను 1997 జూన్ 1న వివాహమాడెను. కరీముల్లా పుట్టినరోజు , వివాహ దినం ఒకటే కావటం యాదృచ్ఛికం. కరీముల్లా, మషరున్ దంపతులకు నల్గురు కుమార్తెలు (తాహిరా, రబియా, అస్మాసాలెహ, వాహెదాకౌసర్) ఒక కుమారుడు (ఉమర్ సైఫుల్లా) జన్మించిరి.

పులుపుల శివయ్య కాలంలో వినుకొండ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీకి పటిష్టమైన పునాదులు వేయబడింది. కమ్యూనిస్టు ఉద్యమాల పురిటిగడ్డగా వినుకొండ మారింది. ఈ ప్రాంతంలో గల ముస్లింలు, దళితులు, చెంచులలో కమ్యూనిస్టు పార్టీ పాగా వేసింది. ఈ ప్రభావం వలననే కరీముల్లా విద్యార్థి దశనుండి వామపక్ష భావజాల విద్యార్థి సంఘమైన ఏఐఎస్ఎఫ్(అఖిల భారత విద్యార్థి సమాఖ్య) నాయకునిగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించాడు. అప్పట్లో వినుకొండలో తరచుగా గొడవలు జరుగుతుండెడివి. ముస్లిములు కమ్యూనిస్టులుగా ఉండేవారు. అగ్రకులాలు సంఘ్ లో ఉండేవారు. ఆ సమయంలో శాంతిని కోరుకుంటూ కరీముల్లా వేసిన కరపత్రం వినుకొండ ప్రాంతంలో సంచలనం రేపింది. ఫలితంగా ఊరి పెద్దల ఆగ్రహానికి గురయ్యారు. కరీముల్లా 'హిందూ-ముస్లిం మిత్రమండలి'. అనే సామాజిక సంస్థను స్థాపించి ఇరువర్గముల




మధ్య మతసామరస్యానికి విశేష కృషి చేసేవారు. ఏఐఎస్ఎఫ్ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ పేద ప్రజల పక్షాన అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. ఈ క్రమములోనే జీవితంలో అనేక అటుపోట్లు, ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. ఆ తదుపరి తండ్రి ఒత్తిడి మేరకు, కుటుంబ ఆర్థిక సమస్యల వల్ల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఒకవైపు మార్చిజాన్ని అధ్యయనం చేస్తూ ప్రజలసమస్యలపై అనేక ఉపన్యాసాలు చేసెడివారు. విద్యార్థి జీవితం నుండే ఎన్నో అభ్యుదయ కవితలు రాస్తూ విద్యార్థులను, ప్రజలను చైతన్యవంతుల్ని చేసెడివాడు. దాదాపు 26 పైగా పుస్తకాలు రాశారు. అందులో 15 కు పైగా ప్రచురించారు. వినుకొండ చరిత్ర (చారిత్రక పరిశోధన-1999)లో, ఆయుధాలు మొలుస్తున్నాయ్ (కవితా సంపుటి -2000) సం వరకూ దాదాపు 10సంవత్సరాలపాటు అభ్యుదయ కవిత్వం రాశారు.

1996లో బాబ్రీ మసీదు కూల్చివేత, తదనంతరం గుజరాత్లో ముస్లింలపై సాగిన మారణకాండ తెలుగు సాహిత్యంపై, విశేషించి ముస్లిం కవులపై గొప్ప ప్రభావం చూపింది.. తత్ఫలితముగా మైనారిటీవాదం పురుడు పోసుకుంది. ఈ సందర్భంలోనే కరీముల్లా "గాయసముద్రం" రాసి మైనార్టీ సాహిత్యానికి ఊపిరి పోశారు. నిత్యం ముస్లింల దేశభక్తి, అమాయక ముస్లింలపై టెర్రరిస్టు ముద్రలు వేయడం వంటి సంఘటనలు కరీముల్లాను ముస్లిం సాహిత్యం వైపుకు అడుగులు వేసేలా చేశాయి. తన సాహిత్య ప్రయాణం ముస్లింల కోసం మాత్రమే పరిమితం చేయక, మొత్తం పీడిత ప్రజల చైతన్యమే లక్ష్యంగా కొనసాగించారు. పెనువిపత్తుగా పరిణమించిన అమెరికన్ సామ్రాజ్యవాదం, ప్రపంచీకరణ తదితర అంశాలపై కరీముల్లా కలం దునుమాడినది. తన 'థూ...' అనే కవితా సంపుటి (2002)లో సాహిత్యంలో సంచలనం సృష్టించినది. కవిగా ఎనలేని ప్రయాణం చేస్తున్న ఈ దశలోనే ముస్లింవాదం పేర సాహిత్యంలోని అతిపోకడలను నిరసిస్తూ ముస్లింలపై ఉన్న అపోహలను దూరం చేసే విధంగా శాంతి, ప్రేమలే లక్ష్యంగా "ఇస్లాంవాదం" అనే నూతన వాదాన్ని 2004లో ఆవిష్కరించారు. తెలుగు సాహిత్యంలో ఇస్లాం వాద సాహిత్య ఆవిష్కర్తగా నిలిచి 'సాయిబు' (2004) దీర్ఘ కవితను రాశారు. ఈ పుస్తకానికి విప్లవ సాహిత్యంలో 'మహా ప్రస్థానము' నకు, దళిత సాహిత్యమున "గబ్బిలం"కు ఎంత ప్రాధాన్యత వున్నదో ముస్లిం సాహిత్యంలో 'సాయిబు'కు అంత ప్రాధాన్యత కలదని పలువురు మేధావులు, సాహితీవేత్తలు విశ్లేషించారు. ఈ పుస్తకంతో మొత్తం తెలుగు సాహిత్యంలోనే "దీర్ఘ కవిత రాసిన తొలి ముస్లిం కవి"గా కరీముల్లా ఖ్యాతి యినుమడించినది. ఈ పుస్తకంపై డా౹౹ఎసుహాసినీ పాండే ఆంగ్లమునందును, డా సుభాని ఉర్దూభాష యందును పరిశోధనా పత్రాన్ని వ్రాసి అలీఘర్ ముస్లిం విశ్వ విద్యాలయమునకు సమర్పించారు. అనేక ఆంగ్ల, హిందీ, ఉర్దూ, తెలుగుదినపత్రికలలో అనేక విశ్లేషణలు కరీముల్లా సాహిత్యంపై వెలువడినవి. సుప్రసిద్ధ సాహితీ విమర్శకులు డా అద్దేపల్లి రామమోహనరావుగారు వ్రాస్తూ "కరీముల్లా కవిత్వం ఒక అగ్నిధారలా సాగుతుంది. హిందూ- ముస్లిం సమైక్యత, నిండైన స్నేహం, శాంతిని అంతిమంగా ఆహ్వానించడం కరీముల్లా ప్రత్యేకత అంటారు. ఉగ్రవాద ప్రచారంలో సమిధలౌతున్న సామాన్య ముస్లింల తరఫున తీవ్రమైన స్వరంతో ముంచుకొస్తున్నకుట్రను ఎదుర్కొన్నాడు. ఎవరి సంస్కృతినీ నిలువనివ్వని అమెరికా సామ్రాజ్యవాదంపై తన ఆగ్రహాన్ని చాలా శక్తివంతంగా ఆవిష్కరించాడు" అని అంటారు. ప్రముఖకవి డా సి. నారాయణరెడ్డి కరీముల్లా సాహిత్యాన్ని కుహనా వ్యవస్థపై సంధించిన అక్షరక్షిపణి అని కొనియాడారు. మరొక కవి శివసాగర్ (కె.జి. సత్యమూర్తి) "కరీముల్లా, కవిత్వం ఓ నిషిద్ధ గీతం. అది అంతిమ చేవ్రాలు. ఈ దేశ కల్లోల సంద్రంలో కరీముల్లా కవిత్వం పోరాడే యుద్ధనౌక" అంటారు. మరొక కవి మిరియాల లక్ష్మీపతి వ్రాస్తూ- మగ్దూం, ఫైజ్, సర్దార్ జఫ్రీ, కైఫీ అజ్మీ వంటి మహాకవుల ప్రగతిశీల భావాలను పుణికిపుచ్చుకున్న గొప్ప కవి కరీముల్లా అని అంటారు. ఇస్లాం వాదమనగానే మత ప్రాధాన్యతా వాదమని అపోహ పడ్తారని కానీ అది పీడిత ప్రజల మనోభావాల విశ్లేషణ అని అనేకులు అభిప్రాయపడ్డారు. న్యూఢిల్లీకి చెందిన హిస్టరీ ఆఫ్ కాంగ్రెస్ వెలువరించిన పుస్తకంలోనూ కరీముల్లా సాహిత్య విశ్లేషణ జరిగింది. ప్రఖ్యాత ఉర్దూ కవి కుతుబ్ సర్షర్ వ్రాసిన పుస్తకంలో తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేసిన అతి ముఖ్య కవుల జాబితాలో అన్నమయ్య నుండి వేమన, జాషువా, దాశరథి, ఆరుద్ర, శ్రీశ్రీ వంటి ప్రముఖులతో పాటు కరీముల్లా సాహిత్యాన్ని కూడా విశ్లేషించటం వినుకొండ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. ఇటీవల కరీముల్లా 'అబాబీలు' అనే నూతన వచన కవితా ప్రక్రియను తెలుగు సాహిత్యంలో ప్రవేశపెట్టడం ఒక విశేషం.

2009లో దూరదర్శన్లో జరిగిన భువనవిజయంలో పండితుల సరసన కరీముల్లా మఖ్దూం మొహియుద్దీన్ పాత్రలో పాల్గొని పండిత పామరులను అలరించారు. ప్రముఖకవి కరీముల్లాతో లైవ్ షో పేరిట టి.వి.1 జరిపిన ఇంటర్వ్యూలో సైతం తన మనోభావాలను కుండబద్దలు కొట్టినట్లు చెప్పటమే కాక తన కవిత్వం పాలకుల పక్షం కాదని సమాజంలోని పేదల పక్షమని స్పష్టం చేశారు. అనకాపల్లికి చెందిన ఇండియన్ హైకూ క్లబ్ (తలతోటి పృధ్వీరాజ్) గారు కరీముల్లాను అనకాపల్లి నందు ఘనంగా సత్కరించి ఆయన ప్రసంగమును, "సాయిబు" దీర్ఘకవితను సీడిలుగా వెలువరించారు.

ముస్లిం సమాజం, ముస్లిం సాహిత్యం అస్తవ్యస్తంగా ఉన్న దశలో కరీముల్లా రాష్ట్రవ్యాప్తంగా వున్న ముస్లిం కవులను సమావేశపరిచి 2006లో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నందు "ముస్లిం రచయితల సంఘం" స్థాపించాడు. తదుపరి 'ఖిబ్లా' (2006) అను కవితా సంకలనాన్ని మరియు మతతత్వ ఉగ్రవాదుల దుశ్చర్యలను నిరసిస్తూ 'కవాతు' (2008) అనే కవితా సంకలనానికి సంపాదకునిగా వ్యవహరించారు. ఈ పుస్తకంపై విజయవాడకు చెందిన డా గుమ్మాసాంబశివరావుగారు అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం నందు పరిశోధనపత్రం సమర్పించారు. ఇటీవల కాలంలో "కోస్తాంధ్ర సాహిత్యంలోప్రాంతీయ చైతన్యం" "పేరుతో అల్సి నాగేశ్వరరావు రాసిన పరిశోధనాత్మక రచనకు కరీముల్లా 'సాయిబు' వస్తువుగా నిలిచింది. ప్రముఖ దినపత్రికలు, సాహిత్య పత్రికలు కరీముల్లా ఇంటర్వ్యూలు ప్రచురించాయి. ఇలా అన్ని విశ్వవిద్యాలయాలలోనూ పరిశోధనాంశంగా కొనసాగుతున్న కరీముల్లా రచనలు భావితరాల చైతన్యానికి బాటలు వేస్తాయనేది నిర్వివాదాంశం.

కరీముల్లా ఇస్లామిక్ సామ్యవాద భావాలను, సామ్రాజ్యవాద వ్యతిరేకతను, హిందూ-ముస్లిం సమైక్యతను తన రచనల ద్వారా ముందుకు తీసుకువెళు_న్న కవి. ఇస్లాంపై ముస్లింల జీవన విధానంపై జరిగే సాహిత్య, సాంస్కృతిక దాడుల్ని ఎదుర్కొంటూ తన సమాజంపై ఉన్న అపోహలను దూరం చేస్తున్న కవి. కనుకే ఇస్లాం వాదమనగానే మతం అని భ్రమపడ్తున్నారని గ్రహించి దానినే తన "ఈద్ ముబారక్" (2008) కవితా సంపుటితో ఇస్లాంవాద ప్రగతిశీల ముస్లిం సాహిత్యోద్యమంగా మలిచిన కవి. కరీముల్లా రాసిన సాహిత్య వ్యాసాలు అనేక నూతన ఆలోచనలకు, భావాలకు ఊపిరి పోశాయి. వాటిపై అన్ని ప్రముఖ దిన పత్రికలలోనూ నెలల తరబడి వాదోపవాదములు, చర్చలు జరిగినవి. కవిగా, విమర్శకునిగా, తాత్వికునిగా ఇప్పటి వరకూ 26కుపైగా పుస్తకాలు కరీముల్లా కలం నుండి వెలువడినవి. ఆయన 'సాయిబు' దీర్ఘకవితకు జాతీయ కళాలయ అవార్డు, గుర్రం జాషువా కళాసాహితీ అవార్డు (2012) లభించాయి. సంస్కృతి (గుంటూరు) చిల్డ్రన్ ఆర్ట్స్ థియేటర్ (బాపట్ల) సాహితీ సుధ (కనిగిరి), శారదా సాహిత్య పీఠం (తెనాలి) జాషువా ఫౌండేషన్ ట్రస్ట్ (హైదరాబాద్) ఆనందమయి (ఒంగోలు), ఇండియన్ హైకూ క్లబ్ (అనకాపల్లి), ప్రకాశం జిల్లా రచయితల సంఘం (ఒంగోలు), వినుకొండ కళా సాహితీ వేదిక (వినుకొండ), కిన్నెర ఆర్ట్స్ థియేటర్ (హైదరాబాద్), మౌలానా అబుల్ కలామ్ అజాద్ జయంతి ఉత్స వాలలో గుంటూరు నగరంలో ఘనసత్కారం, డా నాగభైరవ స్మారక పురస్కారం(2013) .... ఇలా చెప్పుకుంటూ పోతే తెలుగునేల నాల్గు చెరుగులా జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి సత్కారాలు అందుకున్నారు. ఇటీవల నెలవంక నెమలీక మాసపత్రిక కరీముల్లా రాసిన "మృత్యువుకు అటూ... ఇటూ" అనే కవితకు కలహంస సాహిత్య పురస్కారం(2013) అందజేసింది. ఇంకనూ 'అర్ధరాత్రి స్వతంత్ర్యం' అనే కవిత జాతీయస్థాయి ఉత్తమ కవితగా గుర్తింపు పొందింది. 'నడుస్తూనే వుంటాను' అనే కవితకు తెనాలి అభినందన సంస్థ పురస్కారం ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా తన సాహిత్యానికి లభిస్తున్న ఆదరణకు మూలకారణం తను పుట్టి పెరిగిన వినుకొండ గడ్డకు ఉన్న సాహిత్య వారసత్వమే కారణమని వినయంగా చెప్పే కరీముల్లా భారతదేశ సమైక్యతను, సమగ్రతను, మత సామరస్యాన్ని ప్రగాఢంగా నమ్మిన కవి.

అంతేకాక ముస్లింల విద్యాభివృద్ధికై, సామాజిక చైతన్యానికి2013లో 'ముస్లిం విద్యావంతుల వేదిక'ను స్థాపించి అహర్నిశలు శ్రమిస్తున్న సంఘసంస్కర్త. ఇస్లాం అనేది ఒక మతం కాదు. అది ఒక జీవన విధానం అని కరీముల్లా చెబుతాడు. దేవుడు మనిషిని సృష్టిస్తే బలహీనుల్ని దోచుకునే కుయుక్తులతో బలవంతుడే మతాన్ని సృష్టించాడని అంటాడు. సర్వసృష్టి మొత్తం ఏ శక్తి అధీనంలో అయితే వుందో మనిషి ఆ శక్తికి తప్ప ప్రపంచంలోని మరే ఆధిపత్య శక్తులకు తలవంచరాదని చెప్పేదే ఇస్లాం తత్వం. భూమిపైన, అందలి సంపదపైన సర్వమానవులకు హక్కు వుందని, దానిని సమంగా అనుభవిస్తూ పరస్పరం మానవులు శాంతి, ప్రేమలతో విరాజిల్లవలెనని ఇస్లాం బోధిస్తుందంటాడు కరీముల్లా. కారంచేడు, చుండూరు, నీరుకొండలలో దళితుల ఊచకోతల తర్వాత దళిత సాహిత్య చైతన్యం ఏర్పడింది. అదే క్రమంలో స్త్రీ వాదం, ముస్లిం వాదం వచ్చినది. ముస్లింల వాణిని ముస్లింవాదం ప్రతిఫలించలేని కారణంతో ప్రగతిశీల ముస్లిం సాహిత్యోద్యమాన్ని ఇస్లాంవాదంగా తెచ్చి ముస్లింల అస్తిత్వముకు, అభద్రతకు, సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాలకు అక్షరరూపం ఇచ్చాడు. ఈ క్రమంలో ఫాసిస్టు శక్తుల నుండి బెదిరింపులను, ఒత్తిడులను ఎదుర్కొన్నప్పటికీ వెరవక తన కవితా, వ్యాసంగాలను కొనసాగించాడు. కరీముల్లా అన్ని మత సమాజాలలోని మతోన్మాదాన్ని, ఛాందసాలను తీవ్రంగా ఖండించాడు. అన్ని ప్రముఖ దినపత్రికలలోను ఆయన రాసిన సాహిత్య వ్యాసాలు సంచలనం సృష్టించాయి. వాటిపై నెలల తరబడి అనేక పత్రికలలో చర్చలు జరిగినవి. కరీముల్లా రాసిన 'కొలిమి' (2009) సాహిత్య విమర్శనా గ్రంథం సాహిత్యంలోని అతివాదుల ముప్పేటదాడిని ఎదుర్కొంది. మతం పేరుతో సాగే మారణకాండలను, ఉగ్రవాద దుశ్చర్యలను కరీముల్లా తీవ్రంగా వ్యతిరేకించాడు. పాకిస్తాన్ ప్రోద్బలంతో సాగే ఐ. యస్.ఐ ఉగ్రవాదాన్ని, మన దేశంలోని హిందూ ఉగ్రవాదాన్ని, అమెరికా సాగించే మారణకాండలను నిరసిస్తూ ఆయన తెచ్చిన కవితా సంకలనం 'కవాతు'(2008) ఎన్నో ప్రశంసలను అందుకుంది. భారతదేశ సమైక్యతను, విశిష్టతను, లౌకికతను చాటిచెప్తూ కరీముల్లా రాసిన 'కవాతు' కవిత తెలుగు సాహిత్యంలో గొప్ప దేశభక్తి కవితగా కీర్తించబడింది. ఇదే కవిత ఆలిండియా రేడియోలోనూ కరీముల్లా స్వీయపఠనంతో విజయవాడ కేంద్రం నుండి రికార్డయి ప్రసారమైంది. కరీముల్లా 'నన్ను సాయిబును చేసింది వాళ్ళే.. (2013) పుస్తకం వ్రాసినప్పుడు అనేకమంది ఫాసిస్టులు బెదిరించినా ఆయన బెదరలేదు. సామాజిక చైతన్యమే తన కవితల లక్ష్యమని దృఢంగా ప్రకటించారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం మహాసభలు (ఒంగోలు), అభ్యుదయ రచయితల సంఘం మహాసభలు (వైజాగ్) జనసాహితి సాహిత్య సభ(తెనాలి), ముస్లిం రచయిత సంఘం సభలయందే కాక రాష్ట్రవ్యాపితంగా అనేక పట్టణాలలో ఆయన తన సాహిత్యవాణిని బలంగా విన్పించినారు. ఒక ముస్లిం కవిగా తను జీవితంలోసాహిత్య, సామాజిక రంగాలలో ఎదుర్కొన్న వివక్షతను తాను ఏనాడూ మర్చిపోలేనంటారు కరీముల్లా. తురకోడు తెలుగు కవిత్వం రాయడమేమిటని మతోన్మాద భావాలు కలిగిన వారు గేలిచేసెడివారు. సాయిబుకు తెలుగు కవిత్వంపై ఇంత పట్టు ఉండటమేమిటని బాధపడేవారు ఎందరో. అయినా తన సాహిత్య ప్రయాణంలో అలుపెరుగక "వినుకొండ గడ్డపై పుట్టి ఈ నేలపై నడిచే కవిత్వ అగ్నిశిఖ కరీముల్లా" అని సాహితీ విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ప్రముఖ దళితకవి నగేష్ బాబు కరీముల్లా గురించి నేటినిజం పత్రికలో రాస్తూ "కరీముల్లా కవిత్వంలో ఫోర్స్ మాత్రమే కాదు, దాడి తీవ్రంగా వుంటుంది. ముస్లిం విముక్తి ఉద్యమం పటిష్టమైన తాత్విక పునాదినుండి మొదలుకాక మునుపే తెలుగు ముస్లిం కవులు వందడుగుల ముందున్నారు. ఈ గుంపులో తళతళా మెరిసే ఈ ముస్లిం కింగ్ ను అందరూ అందుకోవలసిందే" అంటాడు.

'ముస్లిం' అనే పదం గురించి కరీముల్లా పత్రికలలో చేసిన విశ్లేషణ సాహితీ ప్రపంచంలో ఆలోచన రేకెత్తించింది. ఒకజాతి మరొక జాతిపై, ఒక కులం మరొక కులంపై, ఒక మతం మరొక మతంపై, ఒక దేశంపై మరొక దేశంపై అణిచివేతకు పాల్పడటమనేది మానవ హక్కుల ఉల్లంఘన అవుతుంది. దీనికి వ్యతిరేకంగా దోపిడీ బానిసత్వ భావాలను వ్యతిరేకించి ప్రజలను చైతన్యవంతుల్ని చేసిన ప్రవక్తలు విప్లవ నాయకులు అని వీరిని అనుసరించిన వారే ముస్లింలు అని అంటారు. తన రచనల పరమార్థం విశ్వమానవ శ్రేయస్సు, పీడిత వర్గాల చైతన్యం, దోపిడీ, దరిద్రం లేని ప్రపంచం అని ప్రకటించిన కరీముల్లా తను జీవితంలో అడుగడుగునా ఎదుర్కొన్న వివక్షత, సమాజంలోని పేదరికం తన సాహిత్య గురువులని అంటారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO’s

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI’s Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699



## మళ్లీ బిజీ అవుతున్న - నిత్యామీనన్!

ఆ మధ్య కాస్త నిదానించిన నిత్యామీనన్ గత ఏడాది 'తిరు' సినిమాతో మళ్లీ జూలు విదిల్చింది. అటు తమిళంలో, ఇటు తెలుగులో మంచి హిట్ అందుకుంది. దాదాపు తన కెరీర్ ముగిసిందని అందరూ అనుకుంటున్న సమయంలో వచ్చిన 'తిరు' నిత్యామీనన్ కి మళ్లీ పెద్ద బ్రేక్‌గా నిలిచిందని చెప్పక తప్పదు. ఆ తర్వాత 'కుమారి శ్రీమతి' వెబ్‌సిరీస్ కూడా తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం తమిళంలో జయం రవి హీరోగా తను నటిస్తున్న చిత్రం 'కాదలిక్క నేరమిల్లై'. 60ఏళ్ల క్రితం ఇదే పేరుతో తమిళంలో ఓ చిత్రం రూపొందింది. ఆ సినిమా ఇప్పటికీ అక్కడ క్లాసిక్. ఆ పేరుతో ఇప్పుడు సినిమా చేయడం అంటే నిజంగా సాహసమే. ఉదయ్‌నిధి స్టాలిన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆయన భార్య కిరుతిగ ఉదయ్‌నిధి దర్శకురాలు. ఈ సినిమా గురించి నిత్యామీనన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'మణిరత్నం 'ఓకే కణ్మని' తర్వాత నేను చేస్తున్న పూర్తిస్థాయి ప్రేమకథ ఇది. ఇందులో పాత్ర చాలా భిన్నంగా ఉంటుంది. కురితిగ అద్భుతమైన దర్శకురాలు. తను నా పాత్రను తీర్చిదిద్దిన తీరు అద్భుతం.

ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేశాం. బహుశా సమ్మర్‌లో విడుదల ఉండొచ్చు. నేను మాత్రం ప్రేక్షకుల మధ్యలో కూర్చొని ఈ సినిమా చూస్తా' అని చెప్పుకొచ్చింది నిత్యామీనన్









Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan